# నాగర్ కర్నూల్ పార్లమెంటు బి ఆర్ ఎస్ అభ్యర్థిని గెలిపిద్దాం

## – ఢిల్లీలో తెలంగాణ వాణి వినిపిద్దాం





అలంపూర్ ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): అలంపూర్ నియోజకవర్గం కేంద్రంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సన్నాహాక సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్సీ చల్లా వేంకట్రామి రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన రెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి అలంపూర్ ఎమ్మెల్యే కండువా కప్పి స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పదేళ్ల కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మంచి కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు మధ్యవర్తి లేకుండా నేరుగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలు దేవునికే తెలుసు ప్రజల పరిస్థితి రైతుల పరిస్థితి చాలా దీనమైన పరిస్థితిగా మారింది. సరైన కరెంటు నీళ్ల లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. కావున కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే త్వరలోనే జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో గ్రామాలలో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసే పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. మాజీ మంత్రి మాట్లాడుతూ 60 ఏళ్లు లో కాంగ్రెస్ పార్టీతో సాధ్యం కానీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పదేళ్లలో కేసీఆర్ పాలనలో సాధ్యం చేసుకోవడం జరిగింది. తెలంగాణలో కెసిఆర్ పాలనలోనే ప్రజలకు మేలు జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఈ 100 రోజులు ఆరు గ్యారెంటీలు ఏ మాత్రం కూడా ఏ ఒక్క పథకం కూడా అమలు కాలేదు. కేవలం మాటలకే పరిమితమైనవి. ప్రజల్లోకి ఈ పథకాలు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు మోసం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారాన్ని చేపట్టుకున్నారు. కెసిఆర్ పాలనలోని అమలైన సంక్షేమ పథలను ఆపివేసి ఆరు గ్యారెంటీలు ప్రజలకు మేలు చేస్తాయని మాయ మాటలు చెప్పి మళ్ళీ ఇప్పుడు కేంద్రంలో రాహుల్ గాంధీ గెలిస్తే ఈ ఆరు గ్యారెంటీ పథకాలు అమలు అవుతాయని చెప్పడం చాలా విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ఈమధ్య కొత్తగా దేవుళ్ళ పైన ఒట్టు వేసి రైతు రుణమాఫీ ఆగస్టు 15 లోపు చేస్తానని మాయ మాటలు చెప్పడం జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికల ముందేమో డిసెంబర్ 9వ తేదీ నాడు అన్నారు. మళ్లీ ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల ముందు ఆగస్టు 15 లోపు అంటున్నారు. అస్సలు మాట మీద నిలబడని వ్యక్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టి మాటలు చేతలు ఏమీ లేవని సూచించారు. కాబట్టి ప్రజలందరూ త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మంత్రి వర్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ నాయకత్వం లోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసుకోవడం జరిగింది. ఎలాంటి మధ్యవర్తి లేకుండా ప్రతి పేదింటి వారికి నేరుగా సంక్షేమ పథకాలను అందించిన నాయకుడు కేసీఆర్. గత 60 ఏళ్ల కిందట ఈ ప్రాంతంలోని రైతులు ప్రజలు మహారాష్ట్ర, కర్ణాటక వంటి ప్రాంతాలకు జీవనోపాధి కోసం వెళ్లేవారు. కెసిఆర్ పాలనలో రైతులకు సరైన సమయంలో నీళ్లు కరెంటు లభించడంతో తిరిగి ఈ ప్రాంతంలో వచ్చి వారు వ్యవసాయ పనులు చేస్తూ అభివృద్ధి చెందుతున్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగింది. అనేకమైన సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరిని ఆదుకొనడం జరిగింది. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు కేసీఆర్. ప్రపంచంలోని ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దళితులకు అభివృద్ధి కోసం దళిత బంధువును ప్రవేశపెట్టి ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలను అందించిన ఏకైక నాయకుడు కేసీఆర్. అదేవిధంగా గిరిజన తండాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చి వారి పరిపాలన వారు జరిపే విధంగా కృషి చేసిన నాయకుడు కేసీఆర్. ఇలాంటి నాయకుడు ఇప్పుడు లేకపోవడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. గొప్ప నాయకున్ని పోగొట్టుకున్నామని బాధపడుతున్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఆనాడు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేసి 420 హామీలను ప్రజలకు ఇందిరమ్మ రాజ్యం వచ్చే విధంగా కృషి చేస్తామని మాయ మాటలు చెప్పారు. కేవలం వారి స్వార్ధ రాజకీయాల కోసం ప్రజలను మోసం చేశారు. ఆరు గ్యారెంటీలను వారంటీల లేని విధంగా మార్చారు. ఏ ఒక్క పథకం కూడా వేయలేదు ప్రజలకు మేలు కాలేదు. ఏదో బస్సు పథకం మాత్రమే కొంత అయింది దానివల్ల మహిళలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సరైన సౌకర్యం లేక బస్సులో ప్రయాణం చేయలేక ఎన్నో ఇబ్బందులను పడే పరిస్థితి కూడా మనం చూడడం జరిగింది. రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ 9వ తేదీ రైతుల ఖాతాలో ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు ఒక్కరికి కూడా రుణమాఫీ కాలేదు. మళ్లీ ఎప్పుడు పార్లమెంట్ ఎన్నికలు సందర్భంగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని దేవుళ్ళ మీద ప్రమాణం చేస్తూ ప్రజలకు మోసం చేస్తూ అరచేతిలో వైకుంఠం చూపెడుతున్న రేవంత్ రెడ్డి. ఈ సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రైతుబంధు లేదు, రైతు రుణమాఫీ లేదు, రైతు బీమా లేదు, ఇలాంటి హామీ లేదు కేవలం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసమే కృషి చేస్తున్నాడు. టిఆర్ఎస్ లో గెలుపొందిన నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువానికి వారికి పార్టీలోకి ఆహ్వానించే పనిగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. రైతుల కోసం ఆనాడు కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశిస్తే ఈనాడు ప్రస్తుత ముఖ్యమంత్రి రైతులకు డిసెంబర్ 9వ తేదీ నాడే రుణమాఫీ చేస్తానని అన్నారు. కానీ ఇప్పటికి వంద రోజులు అయింది రైతులకు రుణమాఫీ మాట దేవుడెరుగు రైతుబంధు, రైతు బీమా గురించి కూడా మాట్లాడే పరిస్థితి లేదు. ఎన్నికల సమయంలో కేసీఆర్ రైతు బంధు డబ్బులను విడుదల చేస్తానంటే అడ్డుకున్నారు. కాంగ్రెస్ నాయకులు కుట్ర పూర్వకంగా రైతులు అభివృద్ధి చెందితే అనే భయంతో రైతులను మళ్లీ పూర్వ వైభోగం వచ్చే విధంగా ఈ ప్రాంతంలోని పాలమూరు రైతులు మళ్లీ పరాయి దేశాలకు పరాయి రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి కాంగ్రెస్ వల్లనే సాధ్యమవుతుంది. బిజెపి పార్టీ నాయకులు కేంద్రంలో నరేంద్ర మోడీ పదేళ్లలో కృష్ణా జలాల వాటాల గురించి అడగడం జరిగింది. వాటాలను ఇప్పటి వరకు కూడా ఆంధ్ర తెలంగాణ వాటాలను వేరు చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా మంజూరు చేయలేదు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇయ్యలేదు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెడుతూ కేవలం మతం పేరుతో జైశ్రీరామ్ అనే విధానంతో రాజకీయం చేస్తూ ఉన్నారు. మేము కూడా హిందువులమే మేము కూడా శ్రీరాముని పూజిస్తాం కానీ ఏనాడు కూడా మతం పేరుతో రాజకీయం చేయలేదు. కేసీఆర్ తెలంగాణలో ఎంతో అద్భుతమైన యాదాద్రి లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో నిర్మించారు. తెలంగాణ లో టిఆర్ఎస్ పార్టీ అన్ని మతాలను గౌరవిస్తాది భిన్నత్వంలో ఏకత్వం వలే కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి అన్ని వర్గాల ప్రజలకు కోసం కృషి చేసిన నాయకుడు కేసీఆర్ అని గర్వంగా చెప్పారు. కాబట్టి ప్రజలారా తెలంగాణలో బిజెపికి, కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి ప్రజలందరూ ఈ సమరానికి సిద్ధంగా ఉండాలి రాబోయే ఎన్నికలలో సత్తాని చూపాలి అని తెలిపారు. త్వరలో జరగబోయే పార్లమెంటు లో ఎన్నికల నాగర్ కర్నూల్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి మన ప్రాంత వాసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి మే 13 తేదీ నాడు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మాట్లాడుతూ నేను నడిగడ్డ వాసిని. బహుజన బిడ్డని. బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల బరిలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేయడం జరుగుతుంది. నేడు పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధికి 100 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధికి జరిగే పోటీలలో ప్రజలు ఎటువైపు తీర్పిస్తారో మీరే నిర్ణయించుకోండి. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఎన్నో అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి నేరుగా ఎలాంటి మధ్యవర్తి లేకుండా సంక్షేమ పథకాలను అందించిన నాయకుడు కేసీఆర్ అని గర్వంగా చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల కోసం ఆనాడు కెసిఆర్ అహర్నిశలు శ్రమించడం జరిగింది. రైతులకు అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగింది. నేను పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేసి కెసిఆర్ నిర్వహించిన గురుకుల పాఠశాలకు కార్యదర్శిగా పనిచేసే ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం జరిగింది. ఈ గురుకుల పాఠశాలను చదువుకుంటున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఎంతోమంది విద్యార్థులు నేడు ఐఏఎస్ ఐపీఎస్ ఆర్మీ, డాక్టర్ పోలీస్ లాంటి ఎన్నో సంస్థలలో ఉద్యోగాలను సాధించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీలో చేరే సమయంలో అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో ప్రలోభాలకు గురి చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి వస్తే రాష్ట్రస్థాయి పదవి ఇస్తామని ఆఫర్లు కూడా ఇవ్వడం జరిగింది. వాటిని తిరస్కరించి కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి నేను సిద్ధమయ్యాను. నేను కూడా పాలమూరు బిడ్డని నేడు సీఎం రేవంత్ రెడ్డి నేను పాలమూరు బిడ్డను పాలమూరు బిడ్డను అని చెప్పుకోవడం జరుగుతుంది. మనమందరం కూడా పాలమూరు బిడ్డలమే పాలమూరు గడ్డలో పుట్టిన ప్రతి ఒక్కరు పాలమూరు బిడ్డ పాలమూరు అభివృద్ధి కోసం నువ్వు ఏనాడైనా కృషి చేశావా మూడు నెలలు కావడం జరుగుతుంది పాలమూరులో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఆలోచన చేశావా. అని సూటిగా ప్రశ్నిస్తున్నాం. నేడు రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుంది. నీళ్ల లేక కరెంటు లేక ఎన్నో ఇబ్బందులను తెలంగాణ రాష్ట్రంలో ఎదుర్కోవడం జరుగుతుంది. నేడు వారి పరామర్శించడానికి బి.ఆర్.ఎస్ అధినేత కేసిఆర్ తన ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోయినా కూడా రైతుల కోసం సూర్యాపేట, నల్లగొండ జిల్లాలకు వెళ్లి రైతుల కష్టసుఖాలను తెలుసుకోవడం జరుగుతుంది. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో ఏ నేత కాంగ్రెస్కు వస్తాడా ఏ నేతను కాంగ్రెస్ పార్టీలో చేరికలు చేద్దాం అనే దిశ వైపుగా వెళుతున్నారు. రైతుల పక్షాన గాని ప్రజల పక్షాన గాని బడుగు బలహీన వర్గాల పక్షాన గాని ఏమాత్రం కూడా ఏ చిన్నంత కూడా ఆలోచన చేయడం లేదు. ఇలాంటి అసమర్ధ ముఖ్యమంత్రికి త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు తగిన గుణపాఠం చెప్పే విధంగా కృషి చేయాలి అని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క నాయకుడు నేనే ఎంపీ అభ్యర్థిని నేనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని భావించి గ్రామ గ్రామాలలో ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రచారంలో నిర్వహించి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపు విషయాలను ప్రజలకు దృష్టికి తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని గురించి వివరించి త్వరలో జరగబోయే మే 13వ తేదీ నాడున నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలకు కారు గుర్తుపైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ లు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నాగర్ దొడ్డి వెంకట రాములు, గడ్డం కృష్ణారెడ్డి, అలంపూర్ నియోజకవర్గం ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొంతిని విమర్చించే స్థాయి పెద్ది కి లేదు అవగాహన లేని మాటలు మాట్లాడితే సహించేది లేదు

## - గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య గౌడ్



చెన్నారావుపేట ఏప్రిల్. 23 (వుదయం ప్రతినిధి ): నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ని విమర్శించే స్థాయి మాజి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి లేదని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నరయ్య గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద. గౌడ్ అన్నారు..ఈ రోజు మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,ఎంపీ అభ్యర్తి మాలోత్ కవిత మాట్లాడిన అవగహన లేని మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 4 నెలలు మాత్రమేనని కానీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ళు అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజలకి,నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు ఎం ఒరగపెట్టారని ఎద్దేవా చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నీళ్లు రావట్లేదని,కరువు వచ్చిందని అవివేకంగా మాట్లాడుతున్నారని డిసెంబర్ వరకు బి ఆర్ ఎస్ ప్రభుత్వమే కధ అధికారంలో ఉంది .ఆనాడు రైతులకు లైబంది ఇచ్చింది మీ ప్రభుత్వం ప్రభుత్వ అదికారులే కధ అని ప్రశ్నించారు..నిన్న ఎండిపోయిన పంటను పరిశీలిస్తూ ఎమ్మెల్యే మీద అవాకులు చెవాకులు అవగహన లేని మాటలు మాట్లాడి వెళ్లి పోయారని అన్నారు.డీబీమ్ 40 ద్వారా కోపాకుల చెరువుకు నీరు రావడానికి అవకాశమే లేదని,డిబిఎం కి కోపాకుల చెరువుకు సంబందం లేదన్నారు.. ఎమ్మెల్యే గా ఉండి ఎన్ని సార్లు నీళ్లు ఇచ్చారో చెప్పాలని అన్నారు.ఎమ్మెల్యే మాధవరెడ్డి మండలాల వారిగా సమీక్షలు చేసి ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఘనత ఎమ్మెల్యే దొంతి ది అని అన్నారు. సీసీ రోడ్లు,బోర్లు,దేవాలయాల ప్రహరీ గోడలు సాంక్షన్ చేసి పూర్తి చేయించిన ఘనత ఎమ్మెల్యే దొంతిది అని అన్నారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంకా నిద్ర లేవలేదని పార్లమెంట్ ఎన్నికలు వచ్చే సరికి హడావుడిగా నియోజకవర్గం లో పరుగులు పెడుతున్నారని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.10 ఏళ్ళు అధికారంలో ఉండి నియోజకవర్గానికి, మండలానికి ఎన్ని నిధులు తీసుకు వచ్చి అభి వృద్ధి చేసావో చెప్పాలని డిమాండ్ చేసారు.ఎన్నికలు రాగానే నియోజకవర్గ ప్రజలు గుర్తుకు వస్తారని హడావుడి గా ప్రొసీడింగ్ లు లేకుండా పనులు తీసుకొచ్చిన అని పేపర్ ప్రకటనలు ఇచ్చారే తప్పా 10 ఏళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఏ ఒక్క అభి వృద్ధి కార్యక్రమం చేసారో చెప్పాలని అన్నారు.కేవలం ఓట్ల కోసమే హడావుడి గా రోడ్ల నిర్మాణము చేపట్టి మధ్యలో వదిలేస్తే ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురి అయ్యారో ప్రజలకు తెలుసని అందుకే నియోజకవర్గ ప్రజలు,మండల ప్రజలు వాత పెట్టారని వారు అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్త ఎమ్మెల్యే మాధవరెడ్డి వెంట ఉన్నారని అవాక్కులు చేవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ ల్లో 4 గ్యారంటీలు అమలు చేశామని మిగతా గ్యారెంటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కట్టుబడి ఉంటారని అన్నారు.అభి వృద్ధి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు..ఈ కార్యక్రమంలో విజేందర్,గుగులోత్ నాని,కోరే కట్టయ్య,రవి,ఆరె మహేందర్,మసక కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్వో

జన్నారం,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) మండలంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని డిఎంహెచ్వో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున ఉదయం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంచిర్యాల డి ఎం హెచ్ ఓ సుబ్బారాయుడు ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం ఇబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమాశ్రీ,డాక్టర్ శివ ప్రతాప్,డాక్టర్ ఫయాజ్ ఖాన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# నివాసపు ఇంటిపై కూలిన మామిడి చెట్టు

నిజాంసాగర్, ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ , మహ్మద్నగర్ ఉమ్మడి మండలంలో గత వారం పది రోజులుగా నిత్యం ఏదో ఒక చోట అకాల వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. అదేవిధంగా సోమవారం రాత్రి భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురియడంతో మహ్మద్నగర్ మండలంలోని కొమలంచ గ్రామానికి చెందిన రుద్ర రాధాకిషన్ అనే వ్యక్తికి చెందిన నివాసపు ఇల్లు కూలిపోయింది. ఇంటి పక్కనే ఉన్న పెద్ద మామిడి చెట్టు ఈదురుగాలులు, వర్షానికి ఇంటి పై పడిపోవడంతో ఇల్లు కూలిపోయిందని, నిరుపేదన్నైన తనను ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.



# నిజాంసాగర్ మండల వ్యాప్తంగా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



నిజాంసాగర్, ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్, మహ్మద్నగర్ మండల కేంద్రాలతో పాటు మండలాల పరిధిలోని సింగితం, కొమలంచ, తెల్గాపూర్, వెల్గనూర్, మాగి, ఆరేడు, గోర్గల్, బూర్గుల్, నర్వ తదితర గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయాన్నే భాజా, భజంత్రీలతో హనుమాన్ ఆలయాలకు చేరుకుని ఆంజనేయస్వామికి సింధూర ధారణ గావించి పువ్వుల దండలు వేసి స్వామివారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు తమ గ్రామాలను, ప్రజలను, పాడి పంటలను చల్లంగ చూడుమంటూ ఆంజనేయస్వామిని వేడుకున్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మాగి గ్రామంలో మాజీ జీడ్పీటీసీ చీకోటి జయప్రదీప్%-%నాగలక్ష్మీ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ జయంతి ఉత్సవాల్లో గ్రామపెద్దలు, ప్రజలు, స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్



మేడిపల్లి వుదయం ప్రతినిధి ఏప్రిల్ 23: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 18వ వార్డులోని శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలు శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్ దంపతులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజల నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు గణేష్ నేత, బాలకృష్ణ, మధుసూదన్ గౌడ్,యాదగిరి, కృష్ణయ్య, తివారి, నర్సింహా రెడ్డి,గోపాల్ నాయక్, దిబ్బ.శ్రీను, శ్రీశైలం, మరియు పలు కాలనీలలోని భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న దేవాదాయ సమాచార పౌర సంబంధాల కమిషనర్ హనుమంతరావు





జగిత్యాల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) గోదావరి నది పుణ్యక్షేత్రంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం అభివృద్ధి చెందిందని దేవాదాయ సమాచార పౌర సంబంధాల కమిషనర్ ఎం హనుమంతరావు అన్నారు మంగళవారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ సందర్శన దర్శనం కోసం రావడం జరిగిందని ఆయన తెలిపారు గోదావరి నది పరివాహక ప్రాంతంలోని ధర్మపురి పుణ్యక్షేత్రం దర్శనానికి భక్తులు రావడం జరుగుతుందని తెలిపారు దేవాలయంలో రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు అంతకుముందు ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు అనంతరం నిత్యాన్నదానంలో భక్తులతో కలిసి భోజనం చేశారు ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పలు సమస్యలపై ఆర్జీలు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్ తహసిల్దార్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నిజాంసాగర్, ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని ఆయా గ్రామాలలో మంగళవారం నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నిజాంసాగర్, మహ్మద్నగర్ మండలాల పరిధిలోని తుంకిపల్లితాండా హనుమాన్ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.

ఆంజనేయస్వామి ధైర్యానికి ప్రతీక అని స్వామివారిని తలిస్తే ఎంతటి కార్యమైన నెరవేరుతుందని పేర్కొన్నారు. రామభక్తుడు, వాయునందనుడు, పవనసుతుడు అయిన ఆంజనేయుడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తాను వేడుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట జిల్లా ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు లోక్యానాయక్, చీకోటి జయప్రదీప్, జీహెచ్ఎంపీ డిప్యూటి ఇంజనీర్ శంకర్నాయక్, రమావత్ గోపిసింగ్, రామ్సింగ్, శివ, లాల్, రాజు, పాండు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# డిబిఎమ్-40 కోపాకుల చెరువుకు సంబంధం లేదు..కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధు సుధన్ రెడ్డిలి



చెన్నారావుపేట, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): డిబిఎమ్ -40 అనేది కోపాకుల చెరువుకు సంబంధం లేదని కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధు సుధన్ రెడ్డి అన్నారు...ఈ రోజు మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,మధు సుధన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ లు మాట్లాడుతూ నిన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,ఎంపీ అభ్యర్తి మాలోత్ కవిత మాట్లాడిన అవగహన లేని మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 4 నెలలు మాత్రమేనని కానీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ళు అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజలకి,నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు ఎం అభి వృద్ధి చేసారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నీళ్లు రావట్లేదని,కరువు వచ్చిందని మాట్లాడుతున్నారని డిసెంబర్ వరకు బి ఆర్ ఎస్ ప్రభుత్వమే కథ అధికారంలో ఉందని అన్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోనే అధికారులు తై బందీ ఇచ్చారని గుర్తు చేసారు.. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు ఇచ్చే క్రమంలో మోటార్లు కాలిపోతే కాంగ్రెస్ నాయకులు మారమ్మత్తులు చేసి రైతులకు నీరు అందించిన ఘనత కాంగ్రెస్ నాయకులదని అన్నారు..ఎమ్మెల్యే మాధవరెడ్డి మండలాల వారిగా సమీక్షలు చేసి ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు,బోర్లు,దేవాలయాల ప్రహరీ గోడలు సాంక్షన్ చేసి పూర్తి చేయించిన ఘనత ఎమ్మెల్యే దొంతిది అని అన్నారు.అదే విధంగా 6 గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు..ఎమ్మెల్యే దొంతి కి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓరవలేక పస లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు..మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్షన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలు వచ్చే సరికి హడావుడిగా నియోజకవర్గం లో పరుగులు పెడుతున్నారని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.10 ఏళ్ళు అధికారంలో ఉండి నియోజకవర్గానికి, మండలానికి ఎన్ని నిధులు తీసుకు వచ్చి అభి వృద్ధి చేసావో చెప్పాలని డిమాండ్ చేసారు.ఎన్నికలు రాగానే నియోజకవర్గ ప్రజలు గుర్తుకు వస్తారని హడావుడి గా ప్రొసీడింగ్ లు లేకుండా పనులు తీసుకొచ్చానని పేపర్ ప్రకటనలు ఇచ్చారే తప్పా 10 ఏళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఏ ఒక్క అభి వృద్ధి కార్యక్రమం అయిన చేసారో చెప్పాలని అన్నారు.కేవలం ఓట్ల కోసమే హడావుడి గా రోడ్ల నిర్మాణమ్ చేపట్టి మద్యలో వదిలేస్తే ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురి అయ్యారో ప్రజలకు తెలుసని అందుకే నియోజకవర్గ ప్రజలు,మండల ప్రజలు వాత పెట్టారని వారు అన్నారు..కాంగ్రెస్ పార్టీలో నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్త ఎమ్మెల్యే మాధవరెడ్డి వెంట ఉన్నారని అవాక్కులు,చేవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ ల్లో 4 గ్యారంటీలు అమలు చేశామని మిగతా గ్యారేంటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కట్టుబడి ఉంటారని అన్నారు.అభి వృద్ధి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు..నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడు ఎమ్మెల్యే దొంతి అని ఆయన అన్నారు..ప్రజలు మెచ్చిన నాయకుడు,అభి వృద్ధికి కట్టుబడి ఉండే నాయకుడు కాబట్టే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకున్నారని గుర్తు చేసారు..మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మీద చేస్తున్న అసత్య ప్రచారం సరి కాదని ఈ సందర్భంగా మధు సుధన్ రెడ్డి అన్నారు.ప్రజలు,రైతులు విస్మరిస్తే కొన్ని రోజుల పాటు నియోజకవర్గ పరిధిలో కూడా లేకుండా పోయిన మాజీ ఎమ్మెల్యే మా నాయకుడిని విమర్శించే స్థాయి నీది కాదని తెలుసుకోవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు రమేష్ యాదవ్,చేవ్వ వెంకన్న,జయేందర్ రెడ్డి,హంస భద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో ఘనంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23,(వుదయం ప్రతినిధి ): హనుమాన్ జయంతి సందర్భంగా బాచుపల్లి లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ ఆగం పాండు ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ విజయోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ వేడుకలలో యువకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని హనుమాన్ విజయోత్సవ ర్యాలీ ని జయప్రదం చేసారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నేతలు



రాయపర్తి ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): మండలం బురహన్ పల్లి గ్రామ పరిధిలోని నాను తండా లోభానోత్ సతీష్-శైలజ ల వివాహ వేడుకలో పాల్గొని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల ఎస్ఎస్సి రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు- మల్లేష్, కిరణ్ తదితరులు పాల్గొనారు.

## మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



జన్నారం,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆయా గ్రామాలలో గల దేవాలయాలలో ఘనంగా నిర్వహించారు. పోనకల్, పైడిపల్లి, ఇంధనపల్లి గ్రామాలలోని గల అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివార్లకు ఆలయ పండితులు హెూమం, అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఫోనకల్ లో గల స్థానిక మహాలక్ష్మి సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో వొజ్జల శ్రీనివాస్ సునీత దంపతులచే అభిషేకం కార్యక్రమాన్ని పురోహితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పైడిపల్లి దేవాలయంలో అర్చకులు గుండి సత్తయ్య శర్మ ఆధ్వర్యంలో జక్కు సత్తయ్య,వారి కుమారుల చే హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఇందనపల్లి గ్రామ సమీపన గల ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు హనుమాన్ జయంతి సందర్భంగాప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దీంతో మండలంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా పైడిపల్లి దేవాలయంలో జక్కు సత్తయ్య,ఇందనపల్లి దేవాలయంలో వేముల వేణుగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

- జెడ్పి హెచ్ ఎస్ హెచ్ఎం వేణు



వర్ధన్నపేట ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి ): మహిళల భాగస్వామ్యంతోనే సర్కారు బడులు బలోపేతం అవుతాయని అందుకు మహిళలందరూ సహకరించాలని జెడ్పిహెచ్ఎస్ ఉప్పరపల్లి ప్రధానోపాధ్యాయుడు వేణు, డిఆర్డిఎ సెర్ప్ సిసి గోలి కొమురయ్య లు అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కాకతీయ, శ్రీ మణికంఠ గ్రామైక్య సంఘాల నెలసరి సమీక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సర్కార్ బడులను బలోపేతం చెయ్యాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటుచేసి, ఆ కమిటీలకు గ్రామైక్య సంఘాల ప్రతినిధులనే చైర్పర్సన్లుగా బాధ్యతలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు శిక్షణ నైపుణ్యత గల ఉపాధ్యాయుల చేత నాణ్యత ప్రమాణాలు కలిగిన విద్య బోధనతోపాటు సాంకేతిక పరిజ్ఞానం అందించుటకు సుమారు 20 లక్షల ఇంట్రాక్టివ్ ప్యానెల్ టీవీ లు 03 కంప్యూటర్ యంత్రాలు పాఠశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. మౌలిక వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలు కృషిచేస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సిసి గోలి కొమురయ్య వివో ప్రతినిధులు అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్లు కట్ట రజిత దాడి భవాని హై స్కూల్ ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు వివో ప్రతినిధులు ఈసీ సభ్యులు వివో ఏ మమత తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ పక్షాన శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు మధు కర్ణాకర్ సోగ్రాభి హనుమాన్ దీక్ష స్వాములు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వలసలు జోరు... వై సి పి బేజారు.

- కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పులివర్తి నాని.



తిరుపతి జిల్లా,చంద్రగిరి, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు ఉదృతమవుతున్నాయి. వైసీపీ విధివిధానాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియంతృత్వ ధోరణితో విసిగిపోయిన నేతలు వరుసగా ఆ పార్టీని వీడుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం పాకాల మండలం, పంటపల్లి పంచాయతీకి చెందిన వైస్ సర్పంచ్ కె.మధు, పి.నరసింహులు, పి.వెంకటరామయ్య, కె.రవి, సి.సురేష్, పి. వెంకటాద్రి తదితరులు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఓటమి చెందినా కృంగి పోకుండా గడిచిన 5 ఏళ్లుగా పులివర్తి నాని ఆయన కుటుంబ సభ్యులు ప్రజా సమస్యలపై పోరాడుతున్న విధానం, టీడీపీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ఈసారి కోటపై పసుపు జెండా రెపరెపలు చూస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## బలవంతంగా కండువాలు కప్పారు

- సమస్య తీరుస్తామన్నారు.
- వైసీపీ నుంచి సొంత గూటికి చేరిన జనసేన నాయకులు.



తిరుపతి జిల్లా,చంద్రగిరి,ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): గ్రామంలో రోడ్డు సమస్య పరిష్కారిస్తాం రమ్మని చెప్పి బలవంతంగా వైసీపీ కండువాలు కప్పి పార్టీలో చేరినట్లు ప్రకటించుకున్నారని పాకాల మండలం, ఇరుగురంగయ్యగారి పల్లికు చెందిన జనసేన నాయకులు వాపోయారు. సోమవారం ఇరుగురంగయ్య గారి పల్లెలో ముఖ్య అతిథిగా జనసేన చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ మరియు పాకాల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తలారి గురునాథ్ ఆధ్వర్యంలో మళ్లీ సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేమంతా జనసైనికులమని మా కట్టె కాలేంత వరకు జనసేనలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు.

### చెవిరెడ్డి చీప్ ట్రిక్స్ మానుకో !! సిగ్గు పడాలి..

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చీప్ ట్రిక్స్ మానుకుని, సిగ్గు పడాలని చంద్రగిరి నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. సమస్య పరిష్కారం కోసం వస్తే కండవాలు కప్పి వైసీపీలోకి వలసలు అని ప్రకటనలు ఇవ్వడం నీచమైన చర్యగా అభివర్ణించారు. టీడీపీ, జనసేన చేరికలు చూసి ఓటమి భయం ఇలాంటి నీచమైన పనికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. జనసేన పార్టీ తరపున చెవిరెడ్డి చర్యలను ఆయన ఖండిస్తున్నామన్నారు. సొంత గూటికి చేరిన వారిలో ప్రవీణ్, మునికృష్ణ,రాజు, మురళి కార్తీక్, నాగార్జున, వెంకటాద్రి,మహేష్ వెంకటేష్, పురుషోత్తం,దిలీప్ విలేజ్, ఇరుగు మహేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జనసేన జిల్లా కార్యదర్శి నజీర్, జనసేన చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు తపసి మురళి రెడ్డి, తిరుపతి రూరల్ నాయకులు యువరాజ్ , తిరుపతి అర్బన్ మండల అధ్యక్షులు కిషోర్ రాయల్ ,ఉపాధ్యక్షులు జనసేన సాయి మరియు స్థానిక నాయకులు మండల కమిటీ సభ్యులు,జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం జన జాతర బహిరంగ సభలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



కల్వకుర్తి ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి ) నాగర్ కర్నూల్ పార్లమెంటరీ లోని బిజినేపల్లి లో మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, ఆయా మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలతో కలిసి తరలివెల్లి బహిరంగ సభలో పాల్గొన్నారు ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు వెల్దండ మండలం నుండి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, సురేందర్ రెడ్డి, పర్వత్ రెడ్డి సంజీవ్ కుమార్,, మట్ట వెంకటయ్య గౌడ్, మట్ట నాగేష్ గౌడ్, టౌన్ అధ్యక్షులు ఎర్ర శ్రీను ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, , నారాయణ, శ్రీనివాస్ యాదవ్ కేశమల్లకృష్ణ, రమేష్, మల్లేష్, వెంకటేష్, నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు

## విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుడి లక్ష్యం

- ప్రభుత్వ ఉపాధ్యాయుడికి పదవి విరమణ తప్పదు.
- పదవి విరమణ పొందుతున్న హెచ్ఎం మోతిలాల్.



ఖానాపురం ఏప్రిల్ 23 వుదయం ప్రతినిధి: విద్యార్థిని విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల ఉపాధ్యాయురాల లక్షయమని పదవీ విరమణ పొందుతున్న హెచ్ఎం భూక్య మోతిలాల్ తెలిపారు. మండలంలోని దబీరుపేట ప్రాథమిక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న హెచ్ఎం ఈ నెల చివరిన పదవి విరమణ ఉండడంతో స్కూల్స్ మంగళవారంతో పూర్తి కావడంతో రేపటి నుండి సెలవులు ఉండడంతో ఈరోజు పాఠశాలలోని పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలుపుతూ పదవి విరమణ పొందడం బాధాకరమైన ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని పదవీ విరమణ పొందుతున్న హెచ్ఎం తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలోని పదవీ విరమణ పొందుతున్న హెచ్ఎం భూక్య మోతిలాల్ మంగమ్మ దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎంఆర్సి బృందము విద్యార్థులతో కలిసి పదవి విరమణ పొందుతున్న దంపతులకు శాలువా కప్పి పూలబొకే అందించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం జగన్, వీరన్న , భానోత్ వీరన్న, ఎంఆర్సి బృందం వీరమల్ల శశిధర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొట్టిన కారు ఒకరు మృతి పలువురికి తీవ్ర గాయాలు

- సంఘటన స్థలాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది.
- యాక్సిడెంట్ తో జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్.
- సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేసిన ఎస్ఐ.
- గ్రామంలో విషాదఛాయ.

ఖానాపురం ఏప్రిల్ 23 వుదయం ప్రతినిధి: మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి పక్కనే ఆగి ఉన్న ఆటోని అతివేగంతో వచ్చిన కారు ఆటోను బలంగా ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా పలువురు తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో ఆగి ఉన్న ఆటోను కారు ఢీకొట్టిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మహబూబాబాద్ నుండి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి తీవ్ర గాయాలైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంజీఎం ఆర్ఎంతో మాజీ ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి తీవ్ర గాయాలు అయిన వారికి త్వరిగతిన చికిత్స అందించాలని తెలిపారు. రహదారిపై యాక్సిడెంట్ కావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న ఎస్ఐ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన వారిని ఆసుపత్రికి తరలించి చనిపోయిన వ్యక్తిని మార్చురికి తరలించి అనంతరం ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై ట్రాఫిక్కు క్లియర్ చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ఎస్ఐ గ్రామస్తులను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బుధరావుపేట గ్రామం నుంచి నర్సంపేటకు అవసర నిమిత్తం వెళ్లి తిరిగి ఆటోలో గ్రామానికి చేరుకొని దిగి వెళుతున్న క్రమంలో నర్సంపేట నుంచి కొత్తగూడెం వెళ్లే కారు అతివేగంగా వచ్చి ఆటోను గుద్దడంతో ఆటో దిగి నడుచుకుంటూ వెళ్తున్న సులేమాన్(34) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా ఆటోలో ఉన్న లతీఫ్ బి, ఎలంశెట్టి సరిత, యాకుబ్ బి తో పాటు పలువురికి తీవ్ర గాయాలు అయినట్లు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే యాకూబ్ పాష, నాయకులు ఎస్.కె మౌలానా, నేలమరి నాగరాజు, మల్యాల మధుకర్ రావు, పసునూరి వెంకన్న తదితరులు ఉన్నారు.

# పిల్లలు పుట్టని దంపతులకు ఆర్ఎంపీ చికిత్సలు..

**– ఆస్పత్రి సీజ్ చేసిన జిల్లా వైద్య అధికారులు..!**



అలంపూర్ ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): అయిజ మండలం వెంకటాపురం గ్రామంలో ఎండి .గౌస్ పాషా, ఎండి. అక్బర్ బాషా కలిసి సంయుక్తం గా నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకసికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ .శశికళ, మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. ప్రవంతి ఈ ప్రథమ చికిత్స కేంద్రంలో ఆర్ఎంపి లు పిల్లలు పుట్టని దంపతులకు చికిత్స చేయడం గుర్తించారు. పిల్లలు పుట్టని స్త్రీలకు ఆయుర్వేద మందులు అయినటువంటి గాడిద గడప, మిరియాలు, ఎల్లిపాయలు, సొంటి, మొదలగునవి అన్నీ కలిపి ఒక మాత్రంగా తయారు చేసి ఇవ్వడం గుర్తించారు. అదేవిధంగా ఆయుర్వేద మందులతో పాటు అల్లోపతి మందులు, హార్మోనల్ ట్యాబ్లెట్ లు కూడా పిల్లలు పుట్టని వారికి ఇవ్వడం, సుఖ వ్యాధులకు చికిత్సలు నిర్వహించడం గుర్తించారు. అదేవిధంగా ఈ ఇద్దరు ఆర్ఎంపీలు వివిధ రకాల వ్యాధులకు చికిత్సలు నిర్వహించడం రోగులకు యాంటీబయాటిక్ మందులు, పెయిన్ కిల్లర్స్ స్టెరాయిడ్స్, గ్లూకోజ్ బాటిల్స్, మొదలగు వాటితో చికిత్స చేయడం గమనించారు. అదేవిధంగా రోగులకు రక్త పరీక్షల కొరకు టెస్టులు రాసి ల్యాబ్ లకు రిఫర్ చేయడం, వివిధ రకాల ప్రైవేట్ హాస్పిటల్స్ కు, నర్సింగ్ హోమ్స్ కు, స్కానింగ్ సెంటర్స్ కు, సంబంధించిన రిఫరల్ స్లిప్స్ కలిగి ఉండడం మరియు వివిధ రకాల సుఖ వ్యాధులకు చికిత్సలు అందించడం, మెడిసిన్స్ ఎక్కువ మొత్తంలో ప్రథమ కేంద్రంలో నిలువ ఉంచుకోవడం గమనించారు. అదేవిధంగా ఆర్ఎంపీల పేరు ముందు ల్యాబ్ రిపోర్ట్ పై డాక్టర్ అని రాసుకోవడం జరిగింది. ప్రథమ చికిత్స కేంద్రంలో ప్రథమ చికిత్స లు నిర్వహించకుండా క్వాలిఫైడ్ డాక్టర్స్ నిర్వహించే చికిత్సలు ఈ ఇద్దరు ఆర్ఎంపీలు చికిత్సలు నిర్వహిస్తున్నందున ఈ ప్రథమ కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మూసి వేయడం జరిగింది. ఈ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల తో పాటు ఇన్చార్జి డిప్యూటీ. డెమో కె. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి



సాగర్ నియోజకవర్గం ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి ) హాలియా పట్టణంలో వెలసిన గంగమ్మ తల్లి గుడి నీ దర్శించుకున్న మాజీ సీఎల్పీ నేత కె . జానా రెడ్డి నీ అనంతరం కమిటీ వారు సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజా రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ పక్షాన శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు మధు కర్ణాకర్ సోగ్రాభి హనుమాన్ దీక్ష స్వాములు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

బెల్లంపల్లి, ఎప్రిల్23 (వుదయం ప్రతినిధి): తాండూర్ మండలంలో శనివారం నాడు రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను సబ్ స్టేషన్ ప్రాంతంలో పట్టుకోవడంతో వారి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ చేరుకుని భూతులు తిట్టడంతో పాటు డ్యూటీలో ఉన్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు గాను కేసు నమోదు చేసి సోమవారం రోజున రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ జగదీష్ గౌడ్ తెలిపారు. రిమాండ్ కు వెళ్లిన వారిలో ఫర్జానా బేగం,అమీనా బేగం,టీన బేగం, ముకదుం, మోసిన్, యూసఫ్, నరేష్ లు ఉన్నట్లు పేర్కొన్నారు.

# బాదిత కుటుంబాన్ని పరామర్శ



రాయపర్తి ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని మైలారం గ్రామంలో ఇటీవల మరణించిన గబ్బెట వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం 50 కిలోల బియ్యం 5000 రూపాయలు అందజేసిన మానవత్వానికి మారుపేరైన ఏ ఆపద ఉన్న నేనున్నానంటూ ముందుకు వచ్చి చేస్తున్న ఎస్ ఆర్ ఆర్ గ్రూప్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్ ఎల్లారెడ్డి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెడ బాబు గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు చిర్ర రవి గాడి పెల్లి సారయ్య యాకూబ్ రెడ్డి అమ్మిరెడ్డి చిర్ర వేణు కోల సంపత్ పాల్గొన్నారు ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# హనుమాన్ జయంతి వేడుకలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి...

**– దేవాదాయ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు**



జగిత్యాల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి వేడుకలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని జిల్లా యంత్రాంగం అన్ని రకాల పనులు చేపట్టడం జరిగిందని దేవాదాయ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం కొండగట్టు ఆంజనేయస్వామి జయంతి వేడుకల సందర్భంగా దర్శనానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా అధికారులు కల్పించడం జరిగిందని తెలిపారు చలువ పందిళ్ళు త్రాగు నీరు షవర్లు టాయ్ లెట్స్ పార్కింగ్ స్థలాలు వంటి వాటిని సమకూర్చారని తెలిపారు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి వేములవాడ డిప్యూటీ కమీషనర్ కృష్ణ ప్రసాద్ ను నియమించామని ఆయన గత మూడు రోజుల నుండి ఇక్కడే మకాం వేసి అన్నీ పనులను పర్యవేక్షిస్తున్నారు తెలిపారు కాలినడకన వచ్చే భక్తులకు చలి వెంద్రాలు ఏర్పాటు చేశారనీ తెలిపారు వచ్చే జూన్ మొదటి వారంలో పెద్ద హనుమాన్ జయంతి నీ నిర్వహించడానికి సమాయత్తం అవుతుందని తెలిపారు ముందుగా కమీషనర్ కు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు ఈకార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్ ఆలయ ఈఓ చంద్ర శేఖర్ డిప్యూటీ కమీషనర్ కృష్ణ ప్రసాద్ వివిధ శాఖల జిల్లా అధికారులు దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రిని కలిసిన మాజీ సర్పంచ్ ఐలంశివ



కుకునూర్ పల్లి 23ఏప్రిల్ (వుదయం ప్రతినిధి): ఈరోజు ముఖ్యమంత్రి నివాసంలో మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది నామినేషన్ కార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలి. కాంగ్రెస్ పార్టీ 13,14 పార్లమెంట్ సీట్లు గెలబోతున్నాం.కుకునూరుపల్లి గ్రామం మండలం సిద్దిపేట జిల్లా అభివృద్ధికి సహకరించవలసిందిగా ముఖ్యమంత్రి గారిని వినయ పూర్వకంగా కోరడం జరిగింది.ముఖ్యమంత్రి ప్రతి విషయం చక్కగా వినడం జరిగింది. గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి గ్రామం మండలం త్వరలో తన పర్యటన ఉంటుందని అన్నారు కేసీఆర్ ది ఇక ముగిసిన శకం.మతాల మధ్య చిచ్చుపెట్టి భాజపా రాజకీయాలు చేస్తోంది.ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుంది..రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారు.పదేళ్ళలో ఏమి చేయని కేసీఆర్..బస్ యాత్ర ద్వారా ఏమి చేస్తారు. అని అన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు

# జడ్చర్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీకి చుక్కెదురు



జడ్చర్ల నియోజకవర్గ.వుదయం ప్రతినిధి: త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్న జడ్చర్ల నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ 25 మంది మాజీ సర్పంచులు... పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని రంగారెడ్డి గూడ గ్రామంలో నేడు శసనసభ్యులు లిజనంపల్లి అనిరుధ్ రెడ్డి గారినిలి జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు రాజేశ్వర్ రెడ్డి (గొల్లపల్లి )రవి రాథోడ్ నాయక్ (బూరుగుపల్లి పెద్ద తండా )దీపక్ రాథోడ్ నాయక్ (మట్టుబండ తండా )రాములు నాయక్ (దేవునిగుట్ట తండా )శారదా (మరిచేటుతండా )మోహన్ నాయక్ (లక్ష్మణ్ నాయక్ తండా ) గార్లు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వారు ప్రకటించారు.

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



కుకునూర్ పల్లి 23ఏప్రిల్ (వుదయం ప్రతినిధి): కుకునూరుపల్లి మండల కేంద్రంలోని డాగ్ బండ్ల హనుమాన్ పోలీస్ స్టేషన్ దగ్గర రైల్వే ట్రాక్ పక్కన నూతనంగా నిర్మించిన 27 అడుగుల పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఈరోజు రైల్వే అధికారులచే వేద పండితుల కుకునూరు పల్లి గ్రామ భక్త బృందం ప్రజలు మరియు మండల ప్రజలుమధ్య అంగరంగ వైభవంగా స్వామివారి కుంబాభిషేకము ప్రతిష్ట మహోత్సవము ఓం స్వామివారి అభిషేకము మరియు వెయ్యి మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

# ముధోల్ లో ఘనంగా కుస్తీ పోటీలు



ముధోల్, ఏప్రిల్23 (వుదయం ప్రతినిధి): హనుమాన్ జయంతి పురస్కరించుకుని ముధోల్ మండల కేంద్రంలోని జఠశంకర్ ఆలయ ప్రాంగణంలో మంగళవారం కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. ముందుగా హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పోటీలు ప్రారంభించారు. తెలంగాణ నుంచి కాకుండా మహారాష్ట్ర నుంచి మల్లయోధులు పాల్గొని పోటీల్లో తలపడ్డారు. గెలుపొందిన వారికి వెండి కడియం, నగదు బహుమతులు అందజేశారు. పోటీలను వీక్షించడానికి ప్రజలు భారీగా తరలివచ్చారు.

# నర్సంపేట పిఏసిఎస్ చైర్మన్ తొలగింపు

**– తాత్కాలిక చైర్మన్గా వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస్.**

**– ఈనెల 25న నూతన చైర్మన్ ఎన్నిక.**





నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 23: నర్సంపేట పిఏసిఎస్ చైర్మన్ గా గత నాలుగు సంవత్సరాలు విధులు నిర్వహించిన మోరాల మోహన్ రెడ్డిని తొలగించి తాత్కాలిక చైర్మన్గా వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస్ కు తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు పిఏసిఎస్ చైర్మన్గా కొనసాగుతున్న మోరాలా మోహన్ రెడ్డిని విధుల నుండి తొలగించాలని ఉద్దేశంతో గత మార్చి 17వ తేదీన అవిశ్వాసం మెజార్టీ సభ్యులు అవిశ్వాసాన్ని నిర్వహించారు. కాగా అవిశ్వాస సమావేశానికి ముందే చైర్మన్ మురాల మోహన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా అవిశ్వాసం నిర్వహించాలి కానీ ఫలితాలు వెల్లడించకూడదని హైకోర్టు డిసీఓ సంజీవరెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి అవిశ్వాసాన్ని వీడియో రికార్డ్ చేసి ఫలితాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అనంతరం పిఏసిఎస్ మాజీ చైర్మన్ మోరాల మోహన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయిస్తుండడంతో నూతన చైర్మన్ ను ఎన్నుకోవడానికి అడ్డంకిగా మారింది. ఇటీవల హైకోర్టు మోరాల మోహన్ రెడ్డి తరపున వాదపవాదాలు జరిగిన అనంతరం ఆయన పిటిషన్ను కొట్టివేస్తూ నూతన చైర్మన్ ఎన్నుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డి సి ఓ సంజీవరెడ్డికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో సంజీవరెడ్డి గత శనివారం ప్రత్యేక ఉత్తర్వులు ఇస్తూ పిఏఎస్ఏ చైర్మన్గా కొనసాగిన మోరాల మోహన్ రెడ్డిని విధులనుండి తొలగిస్తున్నట్లు అదేవిధంగా తాతకాలిక చైర్మన్గా వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాసును తాత్కాలిక బాధ్యతలు అప్పగించినట్లు డిసిఓ సంజీవరెడ్డి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా నూతన చైర్మన్ ను ఎన్నుకోవడానికి ఈ నెల 25న ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మెజార్టీ సభ్యులు సమావేశానికి హాజరై నూతన చైర్మన్ ను ఎన్నుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. దీంతో నర్సంపేటలో హాట్ టాపిక్ గా మారింది. కాగా మురాళ మోహన్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలుపొంది ఆ తర్వాత అప్పటి టిఆర్ఎస్ పార్టీలో జాయిన్ కావడంతోటే చైర్మన్ పదవి వరించింది. నాటినుండి అవిశ్వాసం కోసం అవిశ్వాస సమయం కోసం ఎదురుచూసిన కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు అదేవిధంగా టిఆర్ఎస్ డైరెక్టర్లు సైతం చైర్మన్ తొలగించాలని కృత నిశ్చయంతో అవిశ్వాసానికి డి సి ఓ కు నోటిసం అందించారు. దీంతో గత మార్చి నెల 17వ తేదీన డిసిఓ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో అవిశ్వాసం నిర్వహించగా అది నెగ్గింది. ఇన్నాళ్లు హైకోర్టు ఆదేశాల కోసం ఎదురుచూసిన డి సి ఓ హైకోర్టు ఆదేశాల ప్రకారం నూతన చైర్మన్ ను ఎన్నుకోవడానికి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 25వ తేదీన జరిగే చైర్మన్ ఎన్నికల్లో మహేశ్వరం సొసైటీ డైరెక్టర్ బొబ్బల రమణారెడ్డి నూతన చైర్మన్గా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెన్ పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# దేశ రక్షనే బాజరంగీల ధ్యేయం

**– శ్రీ పరబ్రహ్మానంద గిరి స్వాములు.**



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 23: విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నర్సంపేట ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా బారి శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నడూ లేని విధంగా హనుమాన్ స్వాములు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పరబ్రంహానంద గిరి స్వాములు వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ హిందువుల ముఖ్యమైన దేవుళ్లలో ఆంజనేయ స్వామి ఒకరు. కష్టసమయాల్లో ఆపద్బాంధవుడిగా, కోరిన కోర్కెలు తీర్చే అభయాంజనేయ స్వామిగా హనుమంతుడిని పూజిస్తారు. ఏటా చైత్ర మాసం పౌర్ణమి రోజును హనుమాన్ చిన్న జయంతిగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమానికి విచేసినటువంటి హిందూ బంధువులకు మరియు హైందవ ధర్మ రక్షకులకు నమస్కరించి మాట్లాడుతూ దేశంలో ఏ దేవునికి లేని రెండు జయంతులు ఒక్క హనుమాన్‌కి మాత్రమే ఉంటాయనీ, హిందువుల ముఖ్యమైన దేవుళ్లలో ఆంజనేయ స్వామి ఒకరు. కష్టసమయాల్లో ఆపద్బాంధవుడిగా, కోరిన కోర్కెలు తీర్చే అభయాంజనేయ స్వామిగా హనుమంతుడిని పూజిస్తారనీ. ఏటా చైత్ర మాసం పౌర్ణమి రోజును హనుమాన్ చిన్న జయంతిగా జరుపుకుంటారు అని,ఈ రెండు జయంతి వార్షికోత్సవాలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది అని హనుమంతుడు శ్రీరాముని ధూత అని, అంతేకాదు ఆయన్ను తన గుండెల్లో పెట్టుకొని పూజించే భక్తుడు కూడా అని, శ్రీరామ భక్తుల్లో హనుమంతుడిదే ప్రథమస్థానం. సీతాదేవి జాడను కనుగొని రాముడి బాధను తొలగించాడునీ ,రావణాసురుడు లంకానగరాన్ని దహనంగావించి భూతప్రేత పిశాచాలను భయపెట్టాడనీ అందుకే ఆయన్ను కొలిస్తే బాధలు తీరిపోతాయని, కష్టాలనుంచి గట్టెక్కిస్తాడని, భయాందోళనలు తొలగిపోతాయనిభక్తులు నమ్ముతారనీ, అలాగే రాముడు తండ్రి మాటను జవదాటని తనయుడిగా, సోదరులను అభిమానించిన అన్నగా, భార్య దూరమైన నిరంతరం అమె కోసం పరితపించే భర్తగా, ప్రజల సంక్షేమం కోసమే వారి మాటకు విలువిచ్చిన రాజుగా, తండ్రి మాటను జవదాటని తనయుడిగా, సోదరులను అభిమానించిన అన్నగా, భార్య దూరమైన నిరంతరం అమె కోసం పరితపించే భర్తగా, ప్రజల సంక్షేమం కోసమే వారి మాటకు విలువిచ్చిన రాజుగా ఎక్కడా ధర్మం తప్పకుండా మనిషి అనేవాడు ఇలా జీవించాలని చూపించినవాడు శ్రీరాముడనీ, సీతాదేవి పతివ్రతా ధర్మానికి ప్రతీక లక్ష్మణుడు భాతృధర్మానికి ప్రతీక అని హనుమంతుడు భక్తికి ప్రతీక అని, తన అంచంచలమైన భక్తితో హనుమంతుడు నేటికీ చిరంజీవిగా ఉన్నాడు. స్వామి భక్తి పరాయణుడైన వాయు నందనుడు నిరంతరం రామ నామ స్మరణతోనే గడిపాడు అని అన్నారు. ఆ రాముడిలోని ఉన్న ఈ పదహారు గుణాలే మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దాయనీ, గుణవంతుడు, వీర్యవంతుడు, ధర్మాత్ముడు, కృతజ్ఞతాభావం కలిగినవాడు, సత్యం పలికేవాడు, దృఢమైన సంకల్పం కలిగినవాడు, చారిత్రం కలిగినవాడు, సకల ప్రాణుల మంచి కోరేవాడు, విద్యావంతుడు, సమర్థుడు, ఎన్నిసార్లు చూసినా ఇంకా చూడాలనిపించే సౌందర్యం కలిగినవాడు, ధైర్యవంతుడు, క్రోధాన్ని జయించినవాడు, తేజస్సు కలిగినవాడు, ఎదుటివారిలో మంచిని చూసేవాడనీ మాట్లాడారు.. అలాగే దేశంలోని ప్రతీ ఒక్కరూ ఈ దేశం యొక్క వారసత్వ సంపదను సంకృతిని కాపాడడంలో హనుమంతుని యొక్క శక్తి సామర్థ్యాన్ని ప్రతి భారతీయుడిలో ఉన్నాయని గుర్తించి విశ్వ విజేతగ , విశ్వ గురువుగా నిలపాలని స్వామీజీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు, ఆంజనేయస్వామి భక్తులు, పాల్గొన్నారు.